రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 19: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం(ఫ్లాగ్‌డే)ను పురస్కరించుకొని జిల్లాలోని విద్యార్థులకు, యువతి, యువకులు, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లకు ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ మేకర్స్‌కు సంబంధించిన జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలను రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ అమరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొనారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, విధుల్లో ప్రతిభను తెలిపేవిధంగా ఉండే ఇటీవల తీసిన 3 ఫొటోలు, 3 నిమిషాల షార్ట్ ఫిల్మ్ తీసి ఈ నెల 23లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి, ప్రతిష్ఠలను పెంపొందించే అంశాలకు సంబంధించి గతేడాది అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు తీసిన 3 ఫొటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాలన్నారు. మరిన్ని వివరాలకు 87126 58164 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

- అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలి
- నాగజ్యోతిని గెలిపిస్తే ములుగు మరింత అభివృద్ధి
- నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- అబ్బాపురంలో ప్రచారాన్ని ప్రారంభించిన పోచంపల్లి
- బతుకమ్మలతో స్వాగతం పలికిన గ్రామస్తులు

అబ్బాపూర్‌లో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, సాంబారి సమ్మారావు

ములుగు, అక్టోబర్19(నమస్తేతెలంగాణ): సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు ప్రాంతానికి చేసిన అభివృద్ధిని, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ, ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఆయన నియోజకవర్గంలోని ములుగు మండలం అబ్బాపురం గ్రామంలో నాగజ్యోతితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డప్పుచప్పుళ్ల మధ్య స్వాగతం పలుకగా, బతుకమ్మలు, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం ములుగును జిల్లాగా మార్చి అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ ములుగు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఆదివాసీ పేదింటి ఆడబిడ్డ అయిన నాగజ్యోతిని అభ్యర్థిగా ఎంపిక చేసి ఎన్నికల బరిలో నిలిపారని తెలిపారు. ప్రజా బలంతో ఎన్నికల బరిలో ఉన్న నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గత ఎన్నికల్లో చేసిన తప్పిదాన్ని తిరిగి ములుగు నియోజకవర్గ ప్రజలు చేయవద్దని సూచించారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ అభ్యర్థి ములుగు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొంది ములుగు నుంచి ప్రాతినిధ్యం వహించినట్లయితే ప్రజా సమస్యలు తీర్చడంతో పాటు ములుగు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీచైర్మన్ సాంబారి సమ్మారావు, మాజీ ఎంపీపీ మస్రగాని వినయ్‌కుమార్, స్థానిక ఎంపీటీసీ ఆరెందుల రాధికా కుమార్, సర్పంచ్ గండి కల్పన కుమార్, నాయకులు వేములపల్లి భిక్షపతి, ఆకుతోట చంద్రమౌళి, దూడబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

బతుకమ్మలను ఎత్తుకొని కోలాటాలు ఆడుతూ స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★GNM నర్సులు, అనుభవం గల LAB టెక్నిషియన్స్ & OT అసిస్టెంట్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM
NTW-0305

★Receptionist & Pre primary teachers in School, Requirements: Female, Fluent English, Any Degree/ B.Tech, Salary: 5000/- to 8000/-, # Opp. Rio Water Plant, Gopalpur, HNK. 8309245271.
NTW-321569

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

HMDA అప్రూవ్డ్ ప్లాటు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618 9182777213

WARANAGAL 9182777556 9182777557 9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

గుర్తు తెలియని కారు ఢీకొట్టి యువకుడి మృతి

నాగూర్‌వలీ(ఫైల్)

శాయంపేట, అక్టోబర్ 19 : రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిని గుర్తు తెలియని కారు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టగా తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శాయంపేట మండలం మాందారిపేట బస్‌స్టేజీ సమీపంలో గురువారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం.. శాయంపేట గ్రామానికి చెందిన షేక్ నాగూర్‌వలి(23) స్థానికంగా ఏయిర్‌టెల్ డిస్ట్రిబ్యూటర్ వద్ద సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా నాలుగేళ్లుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అయితే విధులు ముగించుకుని ఏయిర్‌టెల్ సీఎస్‌ఎం రవికాంత్‌తో కలిసి కొత్త ద్విచక్రవాహనం కొనుగోలు చేయడానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో మాందారిపేట సమీపంలోని శ్రీసాయి వైన్స్ వద్ద రోడ్డుపై ఇద్దరు నడుచుకుంటూ వెళ్తుండగా శాయంపేట నుంచి మాందారిపేట వైపు కొత్త కారు వేగంగా వెళ్తూ వెనుక నుంచి నాగూర్‌వలీని ఢీకొట్టింది. నాగూర్‌వలీ ఎగిరి కిందపడగా తలకు తీవ్ర గాయాలై రక్త స్రావమైంది. గాయాలతో కొట్టుమిట్టాడుతున్న నాగూర్‌వలీని స్థానికులు దగ్గరలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు స్థానికులు చెప్పారు. కారును సీసీ కెమెరాల ద్వారా గుర్తిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ ఘటనతో నాగూర్‌వలీ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

కొమ్మాల వద్ద నగదు పట్టివేత

పట్టుబడిన నగదు చూపుతున్న సీఐ రామకృష్ణ

గీసుగొండ, అక్టోబర్ 19 : ఎన్నికల కోడ్ అమల్లోకి రావటంతో పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. గురువారం మండలంలోని కొమ్మాల బస్‌స్టేజీ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా వరంగల్ నుంచి నర్సంపేటకు వెళ్తున్న సుఖవాసి లక్ష్మి తన కారు లో రూ.2,39.500ల నగదును గుర్తించి పోలీసులు పట్టుకున్నారు. ఆ నగదుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవటంతో సీజ్ చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. ఎన్నికల నియమావళి దృష్ట్యా తమ అవసరాల కోసం డబ్బులు తీసుకెళ్లే వారు సంబంధించిన పత్రాలను వెంట తీసుకోరావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఎస్సై శ్వేత తదితరులు పాల్గొన్నారు.

శివనగర్‌లో పేకాడుతున్న నలుగురి అరెస్టు

రూ.78,420 స్వాధీనం

ఖిలావరంగల్, అక్టోబర్ 19 : మిల్స్‌కాలనీ పోలీసు స్టేషన్ పరిధిలో పేకాడుతున్న నలుగురిని వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని నగదును, మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్ తెలిపిన ప్రకారం.. శివనగర్‌లోని సిక్కుల వాడలో పేకాడుతున్నట్లు వచ్చిన విశ్వాసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సీఐ ఎల్ పవన్‌కుమార్, ఎస్సై ఈ నర్సింహారావు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పేకాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.78,420నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకొని మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు.

మామునూరు పీఎస్ పరిధిలో..

కరీమాబాద్, అక్టోబర్ 19 : విశ్వసనీయ సమాచారం మేరకు మామునూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను గురువారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.32వేల నగదు, 3సెల్‌ఫోన్‌లు, నాలుగు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకుని తదుపరి విచారణకు మామునూరు పోలీసులకు అప్పగించారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు.